## చెక్ వసూలు పాలసీ వివరాల సారంశం

**లోకల్ చెక్‌లు**

బ్యాంక్ శాఖ కౌంటర్‌లలో సమర్పించే చెక్‌లు, శాఖలో వున్న బాక్స్‌లో వేసే చెక్‌లు ప్రతిరోజు ఓ కాల పరిమితిలోపల క్లియరింగ్‌కు కోసం ఆ రోజే పంపబడుతాయి. ఆ కాల పరిమితి తరువాత శాఖలో సమర్పించే చెక్‌లు మరియు ATM
కేంద్రాల్లో వున్న బాక్స్‌లో వేసే చెక్‌లు మరుదినమే క్లియరింగ్‌కు
పంపబడుతాయి.

**అతివేగ క్లియరింగ్**

అతివేగ క్లియరింగ్ సేవలో పాల్గొనే ఇతర బ్యాంకుల ఔట్ స్టేషన్ చెక్‌లు అయా స్థానాల్లో నుండి స్వీకరించబడి, లోకల్ చెక్‌లకు సమానమైన వేగంలోనే క్లియరింగ్‌కు పంపబడుతాయి.

**విదేశాల్లో క్లియరింగ్ చేయవలసిన చెక్‌లు**

ఫారిన్ కరెన్సి చెక్‌లన్ని AD కేటగిరి I బ్యాంక్ శాఖకు పంపబడి అక్కడ రియలైజేషన్ ప్రక్రియ జరుగుతుంది.

**అంగీకరించబడు సమయాలు**

**లోకల్ చెక్‌లు :** బ్యాంక్ శాఖలో వున్న కౌంటర్ లేక చెక్ వేసే బాక్స్ మరియు బ్యాంక్ శాఖలో లేక ఇతర స్థలాల్లో వున్న (ATM) లలో చెక్‌లకు క్లియరింగ్ కాల పరిమితి ఇవ్వబడియున్నది.

**ఔట్ స్టేషన్ చెక్‌లు :** మధ్యాహ్నం 2 గంటలకు ముందు బ్యాంక్ శాఖలో వున్న కౌంటర్ లేక ఇతర స్థలాల్లో వున్న (ATM)లలో చెక్‌లు ఆ రోజే క్లియరింగ్‌కు పంపబడుతాయి. మధ్యహ్నం 2 గంటల తరువాత వేసే చెక్‌లు మరసటి రోజు వర్కింగ్ అవర్స్‌లో క్లియరింగ్‌కు పంపబడుతాయి.

**లోకల్ / ఓట్ స్టేషన్ చెక్‌ల అతివేగ క్లియరింగ్ ఉపకరణాలు**

ఖాతాదారుని వ్యక్తిగత అకౌంట్ కనీసం 6 నెలలైనా సంతృప్తిగా వున్న పక్షాన, బ్యాంక్ స్వయ నిర్ణయం ప్రకారం, లోకల్ / ఔట్ స్టేషన్ చెక్‌లు మరియు ఇతర ఆర్థిక ఉపకరణాలకు తగిన డబ్బును వెంటనే అకౌంట్‌లో డిపాసిట్ చేయుటకు బ్యాంక్ నిర్ణయించవచ్చును. చెక్‌లో వున్న

రోఖ్కానికి వెనువెంటనే అకౌంట్‌లో డబ్బు ట్రాన్స్‌ఫర్ అన్నది ఖాతాదారుని వ్యక్తిగత అభ్యర్థన లేక ముందుగా చేసుకున్న ఏర్పాటుపై ఆధారపడి వుంటుంది.

చెక్‌లోని రోఖ్కానికి వెంటనే డబ్బు చెల్లించటం అన్న సదుపాయం సేవింగ్స్ అటౌంట్స్ / కరెంట్ అటౌంట్స్ క్యాష్ క్రెడిట్ అకౌంట్ వంటి వాటికి మాత్రమే అందించబడుతుంది. ఈ సదుపాయాన్ని పొందుటకు ఏ విధమైన మినిమమ్ బ్యాలన్స్ కూడా అకౌంట్‌లో వుండాలన్న నిర్బంధం లేదు. ఈ పాలసీ ప్రకారం గతంలో క్యాష్ చెల్లించి తీసుకున్న డిమాండ్ డ్రాఫ్ట్స్, వడ్డీ / డివిడెంట్స్ వంటి వాటికి సమానంగా చెక్‌కు గుర్తించబడుతుంది.

**లోకల్ / ఔట్ స్టేషన్ చెక్‌లను కొనుగోలు చేయుట**

తన అవసరానికి ఉపయోగించుకునే పక్షంలో, బ్యాంక్ క్లియరింగ్‌కు వచ్చే లోకల్ / ఔట్ స్టేషన్ చెక్‌లను ఖాతాదారుని అవసరానికి తగినట్టు లేక గతంలో కుదుర్చుకున్న ఏర్పాటు ఆధారంగా ఆ చెక్‌ను స్వీకరించబడుతుంది. ఖాతాదారుడి పరపతిని దృష్టిలో వుంచుకోవటంతోపాటు చెక్ ఇచ్చినవారి తృప్తికరమైన బ్యాంక్ కార్యకలాపాలను చూసే ఈ కొనుగోలు నిర్ణయం వుంటుంది. అయితే స్వీకరించిన లోకల్ / ఔట్ స్టేషన్ చెక్‌లకు విదించే వడ్డీ ఆయా సమయానికి బ్యాంక్ నిర్ణయం ప్రకారం మారుతుంది.

**వడ్డీ చెల్లింపులో ఆలస్యం**

- సూచించిన కాల పరిమితి మించితే సేవింగ్స్ అటౌంట్స్‌కు వేసే వడ్డీ దీనికి వర్తిస్తుంది.
- చెక్ నుండి చెల్లించవలసిన డబ్బు ఓవర్ డ్రాఫ్ట్ / లోన్ అకౌంట్ చెల్లించవలసి వుంటే ఆలస్యానికి అయ్యే వడ్డీ అన్నది ఆ రుణ అకౌంట్‌కు తగిన వడ్డీ శాతం ప్రకారం వుంటుంది.

**అంతేగాక, బ్యాంక్ ఇతర ఏ రకమైన ధనమో, నష్టపరిహారాలో, వడ్డీ అకౌంట్‌లో చెల్లించుటకుఆలస్యం చేస్తే, తాను మోసపోయినట్టు ఖాతాదారుడు అనుకున్నయెడల దానికి బ్యాంక్ ఎటువంటి బాధ్యతా వహించదు.**

**క్లియరింగ్ కోసం తీసుకునివెళుతున్న చెక్‌లు / ఆర్థిక ఉపకరణాలు దారిలో / బ్యాంక్ శాఖలో పోగొట్టుకున్న యెడల**

క్యాష్ క్లియరింగ్ కోసం స్వీకరించబడిన చెక్‌లు లేక ఆర్థిక ఉపకరణాలు దారి మధ్యలో పోగొట్టుకున్నా లేక డబ్బు చెల్లించే బ్యాంక్ శాఖలో పోగొట్టుకున్నా, అది నిజమని గ్రహించిన వెంటనే, బ్యాంక్ వెనువెంటనే ఆ ఖాతాదారునికి సమాచారం అందిస్తుంది. దీంతో ఖాతాదారుడు చెక్ తనకు ఇచ్చిన వారికి ఈ విషయం తెలిపి తద్వారా తన బ్యాంక్ శాఖకు డబ్బు చెల్లించటాన్ని ఆపమన్న కోరికను తెలపవచ్చును. అంతేగాక, అతను తన బ్యాంక్ అకౌంట్‌ను పరిశీలించి తద్వారా క్లియరింగ్ జరుగని చెక్‌లపై తదుపరి చర్యలను తీసుకోవచ్చును.

చెక్‌ను ఇచ్చినవారివద్ద నుండి మరో చెక్‌ను పొందుటకు ఖాతాదురునికి బ్యాంక్ అన్ని రకాలైన సహాయం అందిస్తుంది. ఈ పరిస్థితుల్లో ఖాతాదారునికి కలిగే అదనపు వడ్డీ / నష్టపరిహారం వంటివి నిరూపించబడితే బ్యాంక్ దాన్ని భరిస్తుంది.

**తిరిగి వచ్చిన చెక్‌లను ఖాతాదారునికి తిరిగి అందించే ప్రక్రియ**

క్లియరింగ్ కాకుండా తిరిగి వచ్చిన చెక్‌లు ఏ కారణం చేత అవి నిరాకరించబడినాయి అని దానితో వచ్చిన నోట్‌తో ఖాతాదారునికి వెంటనే ఆ చెక్‌ను పంపబడుతుంది.

**తిరిగి వచ్చిన చెక్‌లకు చెందిన రుసుము**

చెక్ తిరిగి వచ్చినందుకు బ్యాంక్ ఏవిధంగానూ కారణం కానియెడల లేక ఖాతాదారుని పొరపాటూ లేనియెడల బ్యాంక్ దానిపై ఎటువంటి రుసుమును వసూలు చేయదు. చెక్ తిరిగి వచ్చినందుకు గల ధన నష్టాలకు మాత్రమే రుసుము వసూలు చేస్తుంది. ఇతర ఎటువంటి సాంకేతిక కారణాల కోసమూ వసూలు చేయదు.

**తిరిగి వచ్చిన చెక్‌ల నిర్వహణా విధానం**

తిరిగి వచ్చిన చెక్‌ల కోసం, ఖాతాదారుని డిమాండ్ లేనప్పటికీ, బ్యాంక్ ప్రత్యక్ష చర్య అవసర మౌతుంది. బ్యాంక్ నుండి బైటకు వెళ్లే క్లియరింగ్ చెక్‌ల కోసం దానికి చెందిన డబ్బు పొందే ఖాతాదారుని ప్రమేయం అవసరం లేకుండా, బ్యాంక్ తదుపరి క్లియరింగ్‌కు సంబంధించి

24 గంటల లోపు చర్య తీసుకోవాలి. ఖాతాదారుడు నమోదు చేసిన సెల్ నెంబర్‌కు బ్యాంక్ చర్య గురించిన మెసేజ్ పంపబడుతుంది. బ్యాంక్ చర్య అవసరం లేని, తిరిగి వచ్చిన చెక్‌లు ఖాతాదారుని బ్యాంక్ శాఖలో తీసుకోని పక్షంలో, తదుపరి 24 గంటల లోపు, ఖాతాదారునికి కూరియర్ ద్వారా పంపబడుతుంది.

**ఖాతాదారుని చెక్ తరచూ తిరిగి వచ్చే పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలు**

ఓ ఆర్థిక సంవత్సరంలో ఖాతాదారుని అకౌంట్‌లో, 4 సార్లకు పైగా 1 కోటి రూపాయలు విలువగల చెక్‌లు / ECS
కుదుర్చుకున్నవి, ఖాతాలో డబ్బు లేని కారణంగా నిరాకరించబడి తిరికి
వచ్చిన పక్షాన, బ్యాంక్ తన నిర్ణయాధికారం ప్రకారం ఆ ఖాతాదారునికి కొత్త చెక్‌లు ఇవ్వటం ఆపవచ్చు. పైన తెలిపిన నిర్ణయం తీసుకునే సమయంలో ఖాతాదారునికి బ్యాంక్ అనేక మార్లు దీని గురించి తెలియజేసి, నెలవారీ స్టేట్‌మెంట్ పంపేవేళలో లేక కొత్త చెక్ బుక్‌కు దరఖాస్తు చేసుకునే వేళలో తమ నిర్ణయం తెలుపుతుంది.

**బిల్స్ వసూలు**

బిల్స్ వసూలు చేయటంలో ఆలస్యం కలిగితే, బ్యాంక్ ఆ ఖాతాదారునికి సంవత్సరానికి 2% అన్న వంతున ఆలస్యం జరిగిన కాలానికి తగినట్టు వడ్డీ వేస్తుంది. ఆ వడ్డీ ఖాతాదారుని సేవింగ్స్ అకౌంట్‌లో జమ చేస్తుంది. ఆలస్యం అన్నది బ్యాంక్‌కు చెందిన లోపంగానూ వుండవచ్చును.

**తప్పనిసరి పరిస్థితులు**

ఖాతాదారుని బ్యాంక్ అకౌంట్‌లో డబ్బు చెల్లించటంలో ఆలస్యం, బ్యాంక్ నిబంధనలకు విరుద్ధమైన, తప్పనిసరి కారణాలు ఏర్పడినప్పుడు, బ్యాంక్ ఆలస్యానికి కోసం ఖాతాదారునికి ఎటువంటి పరిహారం చెల్లించనవసరం లేదు.